విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న మెదక్‌టుడే దినపత్రికలో విలేకరులుగా పనిచేయుటకు బ్యూరో, మండలలా , జిల్లాల, నియోజకవర్గ స్థాయిల్లో ఉత్సహావంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

RNI NO,TELTEL/2023/88524
మెదక్ టుడే
తెలుగు దినపత్రిక MEDAK TODAY

Call us now! 9494117870

RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY తెలుగు దిన పత్రిక...

శనివారం, ఆగష్టు 16 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 302

## ఆర్ఎస్ఎస్ ప్రపంచంలోనే అతి పెద్ద ఎన్జీవో

# వందేళ్ల సందర్భంగా ప్రధాని మోదీ ప్రశంసలు.

**న్యూ ఢిల్లీ :** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రభుత్వేతర సంస్థ అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కొనియాడారు. ఆర్ఎస్ఎస్ వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రధాని మోదీ అభినందనలు తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ సైద్ధాంతిక మాతృ సంస్థ అయిన ఆర్ఎస్ఎస్‌ను కొనియాడారు. దేశం నిర్మాణంలో ఆర్ఎస్ఎస్ బలమైన భూమిక పోషించిందన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆర్ఎస్ఎస్‌ను ప్రధానమంత్రి అభినందించారు. 'ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల క్రితం ఏర్పడింది. జాతి నిర్మాణంలో ఆర్ఎస్ఎస్ పాలుపంచుకుంది. ఆర్ఎస్ఎస్ భారతదేశ సేవకు అంకితం అయింది. ఆర్ఎస్ఎస్ ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్జీఓ. ఆర్ఎస్ఎస్ చరిత్ర పట్ల నాకు గర్వంగా ఉంది' అని ప్రధాని



మోదీ అన్నారు. ఇక, భువనేశ్వర్‌లోని ఆర్ఎస్ఎస్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రసంగించారు 100 'మన పూర్వీకుల అత్యున్నత త్యాగాల కారణంగానే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి, ఆత్మవిశ్వాసం నింపడానికి, గొడవల్లో మునిగి ఉన్న ప్రపంచానికి మార్గనిర్దేశం చేసే విశ్వ గురువుగా ఉద్భవించడానికి మనం ఎంతో కష్టపడి పనిచేయాలి. కేవలం స్వాతంత్ర్యం సాధించుకోవడంతోనే మనం సంతృప్తి చెందకూడద'ని మోహన్ భగవత్ అన్నారు. ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆగస్టు 26 నుంచి మెగా వేడుకలు నిర్వహించబోతున్నారు. ఈనెల 26 నుంచి 28 వరకు ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ఈ వేడుకలు జరగబోతున్నాయి.

## ఎర్రకోటకు వెళ్లని రాహుల్, ఖర్గే

# కారణం ఇదేనా

**న్యూ ఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగా యి. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోటపై భారత జాతీయ జెండా ఎగర వేశారు. ఈ కార్యక్రమంలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు నేతలు పాలొ న్నారు. అయితే, కాంగ్రెస్ కీలక నేతలు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గేలు మాత్రం ఎర్రకోటకు వెళ్లలేదు. వీరు ఎర్రకోటలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనకపోవటంపై పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. సీటింగ్ సదుపాయాలు సరిగా ఉండవన్న కారణంతోటే ఈ ఇద్దరూ ఎర్రకోటకు వెళ్లలేదని తెలుస్తోంది. గత సంవత్సరం అనుభవాల దృష్ట్యా.. ఈ సంవత ్సరం ఎర్రకోటకు వెళ్లటం మానుకున్నారని సమాచారం. అయితే, రాహుల్, ఖర్గేలు ఎర్రకో టకు ఎందుకు వెళ్లలేదన్నా దానిపై కాంగ్రెస్ పార్టీనుంచి ఎటువంటి అధికారిక ప్రకటన లేదు. ఇక, ఈ ఇద్దరు సోషల్ మీడియా వేదికగా దేశ ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాహుల్ తన పోస్టులో.. 'ఈ స్వేచ్ఛ మన స్వాతంత్ర్య



సమర యోధుల త్యాగాల ఫలితం. ఇది స్వాతంత్ర్యం మాత్రమే కాదు.. నిజాయితీ, సమానత అనే పునాదిపై న్యాయం నిలిచేలా.. అద్భుతమైన భారత్‌ను నిర్మించాలనే సంకల్పం కూడా. ప్రతీ హృదయం గౌరవంతో, సోదరభావంతో నిండి ఉండాలి. ఈ అమూల్యమైన వారసత్వ గౌరవాన్ని కాపాడటం మనందరి కర్తవ్యం. జై హింద్, జై భారత్' అని పేర్కొన్నారు. ఖర్గే తన పోస్టులో.. 'మన ప్రజాస్వామ్యం ప్రతిష్టాత్మకంగా భావించే స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వ విలువలకు మనల్ని మనం తిరిగి అంకితం చేసుకోవడానికి స్వాతంత్ర్య దినోత్సవం ఒక పవిత్ర సందర్భం' అని రాసుకొచ్చారు.

# మహనీయుల స్ఫూర్తితో అభివృద్ధి : రేవంత్

**హైదరాబాద్ :** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి గోల్కొండ కోటపై జాతీయ జెండాను ఎగుర వేశారు. భారత ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలు త్యాగం చేసిన మహనీయులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రపంచ నగరాలతో పోటీ పడే నిర్ణయాలతో తెలంగాణను ముందుకు తీసుకువెళుతున్నామని అన్నారు. అహింసా పద్ధతిలో మహా సంగ్రామాన్ని గెలిచామన్న సీఎం, స్వాతంత్ర్య పోరాటంలో ప్రపంచానికి సరికొత్త మార్గం చూపించామని పేర్కొన్నారు. 1947 ఆగస్టు 15న మాజీ ప్రధాని నెహ్రూచేసిన ప్రసంగం దేశం మొత్తాన్ని ఏకం చేసిందని, దేశ భవిష్యత్ మనల్ని పిలుస్తోందని నెహ్రూ చేసిన ప్రసంగం చిరస్మరణీయం అని గుర్తు చేశారు. మహనీయుల స్ఫూర్తితో తెలంగాణను అగ్రపథంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. నేడు ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నామని, ఆనాడు పెద్దలు వేసిన పునాదులతోనే నేడు దేశం సుసంపన్నంగా ఉందని ఆకాంక్షించారు. సాహసోపేత నిర్ణయాలతో. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత ్వంసాహసోపేత నిర్ణయాలతో సాగుతోందని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. మరోవైపు పేదల సంక్షేమంలో సరికొత్త చరిత్ర రాస్తున్నామని, సంక్షేమానికి కేరాఫ్ అంటే కాంగ్రెస్ పాలన అని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా 3.10 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నామని, సన్నబియ్యం పథకం కేవలం ఆకలితీర్చే పథకం కాదని పేర్కొన్నారు. సన్నబియ్యం పథకం పేదల ఆత్మగౌరవానికి ప్రతీక అని రేవంత్? రెడ్డి చెప్పారు. ప్రజాప్రభుత్వం వచ్చాకే పేదల సమస్యలు పరిష్కారం అవుతు



న్నాయన్న సీఎం రేషన్ షాపులు పేదవాడి ఆకలి తీర్చే భరోసా కేంద్రాలుగా మారాయని తెలిపారు. రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం..గతేడాది ఆగస్టు 15న రూ.2 లక్షల రుణమాఫీకి శ్రీకారం చుట్టామని, రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని సగర్వంగా నిలబడ ్డామని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. విత్తనాలు వేసేనాటికే రైతుల ఖాతాల్లో రైతుభరోసా ఇచ్చామని, పరిమితులు లేకుండా 9 రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్లు వేశామని తెలిపారు. రైతు పండించిన చివరిగింజ వరకు ధాన్యం సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో 78 లక్షల వ్యవసాయ మోటార్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్న సీఎం ప్రభుత్వం అండగా నిలవడంతో రైతులు రాష్ట్రాన్ని అన్న పూర్ణగా నిలిపారని తెలిపారు. కాళేశ్వరం నుంచి నీరు రాకపోయినా :కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి చుక్కనీరు రాకపోయినా ధాన్యం దిగుబడిలో రికార్డు సాధించామని సగర్వంగా చెప్పారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, శ్రీరామ్‌సాగర్, కోయిల్‌సాగర్‌తో వరి పండిస్తున్నట్లు తెలిపారు. పేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్లతో నెరవేరుస్తున్నామని, గత ప్రభుత్వం పదేళ్లపాటు వారికి సొంతింటి కలను దూరం చేసిందని సీఎం రేవంత్? రెడ్డి దుయ్యబట్టారు. నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నట్లు తెలిపారు. మధ్యవర్తులు లేకుండా పేదరికమే ప్రామాణికంగా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని అన్నారు. బీసీ బిల్లులు ఆమోదించండిసామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ డీఎన్ఏలోనే ఉందని, సామాజిక కుల, ఆర్థిక, రాజకీయ, విద్య సర్వేను ఒక యజ్ఞంలా చేశామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సామాజిక సర్వే చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని చేశామని, మార్చి 2న బిల్లులు తెచ్చామని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిన బీసీ బిల్లులను త్వరగా ఆమోదించాలని గోల్కొండ కోటపై నుంచి మరోసారి విజ్ఞప్తి చేస్తున్నట్లు రేవంత్? ఆలోచిస్తామని, నెహ్రూ నిర్మించిన సాగర్, శ్రీశైలం, శ్రీరామ్ సాగర్‌తోనే మనకు నీళ్లు అందుతున్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కాళేశ్వరం పేరుతో రూ.లక్ష కోట్లను గోదావరిలో పోసిందని దుయ్యబట్టారు. రూ.లక్ష కోట్లు వృథా చేసి ఇప్పుడు మళ్లీ సెంటిమెంట్ రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదావరి, కృష్ణా జలాల్లో మన వాటాను వదులుకోవటం జరగదని తేల్చి చెప్పారు.


## బంగాళాఖాతంలో అల్పపీడనం



**హైదరాబాద్:** బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడన ప్రభావం ఇంకా కొనసాగుతుండటంతో, రాష్ట్రవ్యాప్తంగా మరో మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ప్రస్తుతం బంగాళాఖాతంలో ఉన్న అల్పపీడనం మరింత బలపడి ఒడిశా వైపు కదులుతోందని, దీని ప్రభావం తెలంగాణపై స్పష్టంగా కనిపిస్తుందని తెలిపింది. ఈ నేపథ్యంలో..నల్గొండ, యాదాద్రి-భువనగిరి, నాగర్‌కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల, వనపర్తి, మహబూబ్‌నగర్, వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, ములుగు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించారు. ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని సూచించారు. వాతావరణ శాఖ ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితులు తప్ప బయటకు వెళ్లకూడదని, బయటకు వెళ్లినపుడు జాగ్రత్త తప్పనిసరిగా పాటించాలని సూచించింది. నాలుగైదు రోజులుగా కుండపోత వర్షాలతో ఇబ్బందులు ఎదుర్కొన్న హైదరాబాద్‌లో ఆకాశం శుక్రవారం మేఘావృతంగా ఉన్నప్పటికీ, వర్షం మాత్రం పడలేదు.

# దేశంలోని టాప్ 3 ఏపీ

**విజయవాడ:** దేశంలోని టాప్ 3 రాష్ట్రాల్లో ఒకటిగా ఏపీ ని నిలిపామని సీఎం చంద్రబాబు అన్నారు. నేడు 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరి ంచుకొని విజయవాడలోని ఇందిరా గాంధీ స్టేడియంలో వేడుకలను నిర్వహించారు. సీఎం చంద్రబాబు జెండా విష్కరణ చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ2014లో నవ్యాంధ్రప్రదేశ్‌కు మొదటి సీఎంగా ప్రజలు తనకు అవకాశం కల్పించా న్నారు. అనుభవం, ప్రజల సహకారంతో కష్టపడి దేశంలో టాప్ 3 రాష్ట్రాల్లో ఒకటిగా ఏపీని నిలిపామని చెప్పారు. 2019లో వచ్చిన ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందని, ఏపీ బ్రాండ్ ను నాశనం చేసిందని విమర్శించారు. రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి పోయిందన్నారు. రూ.10 లక్షల కోట్ల అప్పులతో ఆర్థిక విధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. తవ్విన కొద్దీ గత ప్రభుత్వం చేసిన అప్పులు, తప్పులు, అక్రమాలు, అవకతవకలు వెలుగుచూస్తున్నా యని చంద్రబాబు అన్నారు. ప్రధాన ఎన్నికల



హామీలైన 'సూపర్ సిక్స్' ను సూపర్ హిట్ చేశామని చంద్రబాబు తెలిపారు. 'తల్లికి వందనం' పథకం కింద కోట్లాది తల్లులకు ఆర్థిక భరోసా కల్పించామని, 'ఎన్టీఆర్ భరోసా' ద్వారా 64 లక్షల మందికి ఇంటి వద్దకే పింఛన్లు అందిస్తున్నామని వివరించారు. 'అన్నదాత సుఖీభవ' కింద 47 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,173 కోట్లు జమ చేశామని, 'దీపం' పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామని పేర్కొన్నారు.

# 79 ఏండ్ల స్వతంత్ర భారతంలో

## కేసీఆర్‌లా పాలించిన నాయకుడు ఒక్కరు కూడా లేరు : కేటీఆర్

**హైదరాబాద్ :** తెలంగాణ కోసం కేసీఆర్ ఏం చేశారని ప్రశ్నించే సన్నాసులకు 25 ఏండ్ల క్రితం ఈ గడ్డపై ఉన్న నిర్బంధ పరిస్థితులు ఏ మాత్రం తెలియని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణకు బద్ధ వ్యతిరేకి అయిన చంద్రబాబు కేంద్రంలో చక్రం తిప్పుతుంటే రాజకీయ పార్టీ పెట్టాలని ఆలోచించడమే దుస్సాహసం అన్నారు. శూన్యం నుంచి సునామీని సృష్టించినట్టుగా తెలంగాణ రానే రాదన్న అనుమానాలను పటాపంచలు చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన కారణ జన్ముడు కేసీఆర్ అన్నారు. తల్లికి జన్మనిచ్చిన తనయుడు అని కేసీఆర్‌ను ప్రజాకవి గోరటి వెంకన్న ప్రశంసించడం ఏమాత్రం అతిశయోక్తి కాదన్నారు. మహేంద్ర తోటకూరి రచించిన ప్రజా




యోధుడు పుస్తకాన్ని తెలంగాణ భవన్‌లో ఆవిష్కరించిన కేటీఆర్, భారత స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఈ పుస్తకావిష్కరణ జరగడం సముచితమని, తెలంగాణ సమాజానికి, ముఖ్యంగా కేసీఆర్ కి ఇది గొప్ప కానుక అన్నారు.

## జమ్మూకాశ్మీర్‌లో క్లౌడ్ బరస్ట్

# 60కి చేరిన మృతుల సంఖ్య

**జమ్మూకాశ్మీర్:** జమ్మూకాశ్మీర్ లోని చషోటి గ్రామంలో క్లౌడ్ బరస్ట్ పెను విషాదం మిగిల్చిన సంగతి తెలిసిందే. క్లౌబ్ బరస్ట్ కారణంగా పదుల సంఖ్యలో జనం ప్రాణాలు పోగొట్టుకోగా.. దాదాపు 200 మంది గల్లంతు అయ్యా రు. శుక్రవారం మధ్యాహ్నం నాటికి మృతుల సంఖ్య 46 నుంచి 60కి చేరింది. చనిపోయిన వారిలో ఇద్దరు సీఆర్‌పీఎఫ్ జవాన్లు కూడా ఉన్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. సంఘటన జరిగిన ప్రాంతంలో సహాయక చర్యలు ఊపందు కున్నాయి. ఆర్మీ కూడా సహాయక చర్యల్లో భాగమైంది. ఇప్పటి వరకు 160 మందిని రక్షిం చినట్లు తెలుస్తోంది. ఒమర్ అబ్దుల్లాకు ప్రధాని మోదీ ఫోన్ కాల్‌ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ఉదయం జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాలతో క్లౌడ్ బరస్ట్ విషాదంపై ఫోన్ చేసి మాట్లాడారు. అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైనంత సాయం చేస్తానని ప్రకటించారు. ఈ మేరకు ఒమర్ అబ్దుల్లా తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'ఇప్పుడే ప్రధాని నరేంద్ర మోదీనుంచి నాకు కాల్ వచ్చింది. కిస్త్వార్‌లోని పరిస్థితుల



గురించి ఆయనకు వివరించి చెప్పాను. అధికారులు తీసుకుంటున్న చర్యలను కూడా వివరించాను. ఆయన మద్దతు, సాయానికి మా ప్రభుత్వం, బాధిత ప్రజలు ఎంతో రుణపడి ఉంటారు' అని పేర్కొ న్నారు. భక్తులే బాధితులుదేశం నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున కిస్త్వార్‌లోని మాచైల్ మాత ఆలయానికి వస్తూ ఉంటారు. యాత్రకు వెళ్లే వారికి చషోటి గ్రామమే బేస్ పాయింట్. ఇక్కడ యాత్రికుల కోసం సామూహిక వంటశాలలు ఏర్పాటు చేస్తారు. భక్తులు ఇక్కడే వాహనాలు వదిలి, కాలినడకన మాచైల్ మాత గుడికి వెళతారు. గురువారం మధ్యాహ్నం ఒక్కసారిగా మెరుపు వరదలు రావడంతో భక్తుల టెంట్లు, దుకాణాలు, వసతి సౌకర్యాలు, సెక్యూరిటీ అవుట్ పోస్టులన్నీ కొట్టుకుపోయాయి. భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది.

## ఈసీని మేనేజ్ చేస్తే

# అన్ని సీట్లే ఎందుకు వస్తాయి

**హైదరాబాద్, ఆగస్టు 15:** తెలంగాణలో తిరంగా ర్యాలీలు ఘనంగా నిర్వహించారని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారని చెప్పారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మూర?త్వంతో జెండాలు ఎగురవేయనీయ లేదని ఆయన మండిపడ్డారు. శుక్రవారం హైదరాబాద్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రధాని మోదీ వచ్చిన తరువాత ప్రతి ఒక్కరూ జెండా ఎగురవేసే కార్యక్రమాన్ని చేపట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం ప్రధాని మోదీ ఆలోచన అని పేర్కొన్నారు. మోదీ పాలనకు ముందు పరిస్థితి.. ఆ తర్వాత ఏమిటనేది ప్రజలు చూస్తున్నారని చెప్పారు. అవినీతి రహిత పాలన అందిస్తున్నారంటూ ప్రధాని మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. రెండు రాజ్యాంగాలు అవసరం లేదంటూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ పోరాటం చేశారని వివరించారు. ఓట్లు గల్లంతు విషయంలో ఎన్నికల సంఘానికి, బీజేపీకి, ప్రధాని మోదీకి ఏం సంబంధమంటూ ఆయన ప్రశ్నించారు దీనిపై ఫిర్యాదు చేస్తే.. ఈసీ చర్యలు తీసుకుంటుందన్నారు. ఎన్నికల సంఘాన్ని తాము మేనేజ్ చేసేలా ఉంటే 240 ఎంపీ సీట్లకు ఎందుకు పరిమితమవుతామంటూ ప్రతిపక్షాలను బండి సంజయ్



సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఒక్క ఇంట్లోనే 300 ఓట్లు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ వాళ్లు 60 ఏళ్ళు దేశాన్ని దోచుకున్నారని.. దీనిపై తాము మీరు రిగ్గింగ్ చేశారని ఎప్పుడైనా అన్నామా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వ్యవహారంతో కాంగ్రెస్ పార్టీ కుక్కలు చింపిన విస్తరి అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్‌లో మీ పార్టీని నమ్మరని.. అక్కడ గెలిచేది బీజేపీనే అంటూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వానికి ఈ సంద ర్భంగా స్పష్టం చేశారు. ఫామ్‌హౌస్‌కు చేరుకున్న కవితరాజ్ భవన్‌లో ఎట్ హోమ్.. హాజరైన సీఎం, డిప్యూటీ సీఎం దంపతులుఇక మార్వాడీలు గో బ్యాక్ అనేది కొంతమంది కమ్యునిస్టులు, కాంగ్రెస్,బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలతో కలిసి నేతలు ఆడుతున్న నాటకమని ఆయన అభివర్ణించారు.

# 16 మందికి శౌర్య పతకాలు

ఆపరేషన్ సిందూర్‌లో ధైర్యసాహసాలు ప్రదర్శించినందుకు 16 మంది సైనికులకు శౌర్య పతకాలు ప్రకటించారు. ఆపరేషన్ సిందూర్‌లో, భారత సైన్యం, ఇతర భద్రతా సిబ్బంది సంయుక్తంగా పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద, సైనిక స్థావరాలపై ఆపరేషన్లు నిర్వహించారు. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా.. ఈ ఆపరేషన్ మే 7 నుంచి 10 వరకు జరిగింది. ఆపరేషన్‌లో రెండు సైనికులు ప్రాణాలు కోల్పోగా, ఏడుగురు గాయపడ్డారు. మరోవైపు, జమ్మూ కాశ్మీర్ పోలీసులు, ఛత్తీస్‌గఢ్ పోలీసులు సహా ఇతర సిబ్బందికి కూడా శౌర్య పతకాలను ప్రకటించారు. ఈ మెడల్స్ భారత్ సరిహద్దుల తొలి రక్షకుల ధైర్యానికి, నేషనల్ విశ్వాసానికి గుర్తింపు అని అధికారులు తెలిపారు. శౌర్య పతకాలతో పాటు..స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పోలీసు, ఫైర్ సర్వీస్, హోంగార్డ్, సివిల్ డిఫెన్స్ విభాగాల అధికారులకు వివిధ రకాల గ్యాలంట్రీ, సర్వీస్ పతకాలను కేంద్ర హోంశాఖ గురువారం ప్రకటించింది. ఈ జాబితాలో మొత్తం 1,090 మంది




ఉన్నారు. కేంద్ర హోంశాఖ వివరాల ప్రకారం, వీటిలో 233 గ్యాలంట్రీ అవార్డులు, 99 రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు, 758 ప్రశంసనీయ సేవా పతకాలు ఉన్నాయి. విధి నిర్వాహణలో అసమాన ధైర్యసాహసాలు ప్రదర్శించిన వారికి అందించే గ్యాలంట్రీ పతకాలలో ఎక్కువ భాగం జమ్మూ కశ్మీర్ సిబ్బందికే దక్కాయి. 226 శౌర్య పతకాలు పోలీసులకుపోలీసు విభాగంలో మొత్తం 226 మంది గ్యాలంట్రీ పతకాలకు, 89 మంది రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలకు, 635 మంది ప్రశంసనీయ సేవా పతకాలకు ఎంపికయ్యారు. వీరి తరువాత సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ సరిహద్దు భద్రతా దళం సిబ్బంది ఉన్నారు.

# మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు





**మెదక్ ఆగస్టు 15 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.పార్టీ కార్యాలయ ఆవరణలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ లు మల్లికార్జున్ గౌడ్, బట్టి. జగపతి, జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులతో కలసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి మహాత్మ గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఎందరో మహానుబావుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. దేశానికి త్యాగమూర్తుల చేసిన సేవలు, త్యాగాలు మరువలేనివన్నారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ లు బట్టి.ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, బట్టి. జగపతి, మెదక్ జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు యం.లావణ్య రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ సిహెచ్. హనుమంత్ రెడ్డి,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ. ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ విశ్వం,భీమరి. కిషోర్,జయరాజ్,ఆర్ కె.శ్రీనివా స్, మాయ మల్లేశం,చంద్రకళ, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజా గౌడ్,నాయకులు లింగారెడ్డి, సోములు ప్రభు రెడ్డి, మోచికిషన్ చింతల నర్సింలు, గౌస్,గోవింద్, శేఖర్ గౌడ్ మహ్మద్, జుబర్ అహ్మద్,కృష్ణ,సాయిలు,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు మండలాల నాయకులు,కార్యకర్తలుసంఖ్యలో పాల్గొన్నారు.

# వరద ప్రవాహ ఉధృతి వలన పరిసర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు కలెక్టర్ రాహుల్ రాజ్



సింగూర్ ప్రాజెక్ట్ వరద ప్రవాహ ఉధృతి ఏడుపాయల అమ్మవారి ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలన



మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు

**పాపన్నపేట, ఆగస్టు 15 మెదక్ టుడే న్యూస్:** పాపన్నపేట మండలంలోని ఏడుపాయల వనదుర్గ అమ్మవారి ఆలయ పరిసర ప్రాంతాలను సంబంధిత అధికారులతో కలిసి శుక్రవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సింగూర్ ప్రాజెక్ట్ గేట్లు ఎత్తివేయడం వల్ల వరద ప్రవాహ ఉధృతితో ఏడుపాయల అమ్మవారి ఆలయం వద్దకు నీరు అధిక మొత్తంలో చేరిందని ఆలయం మూసివేయడం జరిగిందని పరిసర ప్రాంతాలను పరిశీలించి ప్రవాహ ఉధృతి బాగా ఉందని ప్రజల ఎవరిని అటువైపు వెళ్ళనీయకూడదని భద్రతపై దృష్టి సారించాలని పోలీస్ యంత్రాంగానికి సూచించడం జరిగింది అన్నారు.వాతావరణ ప్రతికూల పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నామని ప్రస్తుత వాతావరణం నిర్మానుష్యంగా ఉందని ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైన ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందన్నారు.

# వడియారం గ్రామంలో 79 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు


**చేగుంట ఆగస్టు 15 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం వడియారం గ్రామంలో 79వ స్వతంత్ర దినోత్సవవేడుకలు ఘనంగా నిర్వహించబడినవి ఉదయాన్నే బడి పిల్లలు వివిధ రకాల దుస్తుల వేషాధారణంతో బయలుదేరి గల్లి గల్లి తి రిగి జెండా ఎగరవేయడం జరిగినది. వడియారం గ్రామ గీత కార్మికుడు వెంకట గౌడ్ మాట్లాడుతూ 1947 15 ఆగస్టు నాడు మన భారత దేశానికి పెద్దలు స్వతంత్రాన్ని తెచ్చిపెట్టినారు. స్వాతంత్ర సమరయోధుల ఫలితమే ఎందరో మహానుభావులు 1857 నుండి ఝాన్సీ లక్ష్మీబాయి సిపాయిల తిరుగుబాటు మొదలుకొని 90 సంవత్సరాలు గడిచినటువంటి భారత స్వతంత్ర ఉద్యమం క్విట్ ఇండియా ఉద్యమం నేతాజీ సుభాష్ చంద్రబోస్ అటువంటి పెద్దలు ఎందరో త్యాగధనులు ప్రాణ త్యాగాలు చేసి మన భారతదేశానికి స్వాగతం తెచ్చిపెట్టారు అప్పటినుండి ఇప్పటివరకు కూడా మన భారతదేశంలో చిన్న చిన్న పల్లెలు గ్రామ గ్రామాన కూడ ఈ స్వాతంత్ర జాతీయ పతాక ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నారు.అలాగే మా వడియారం అప్పటిగ్రామ సర్పంచ్ పెద్దలు పోతుల నరసింహారెడ్డి మా గ్రామ కషీర్ వద్ద ఎగిరేయడం జరిగింది . అలాగే అప్పటినుండి ఇప్పటివరకు యువత మహిళా సంఘాలు గ్రామ పెద్దలు రైతులు కలిసి ఈ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుంటున్నాము. స్వాతంత్ర సమరయోధులు అహింస మార్గంలో నడిపించిన ఆ మహానుభావుడు మన జాతిపిత



గాంధీ,పండిత్ జవహర్లాల్,నెహ్రూ వారి అడుగుజాడల్లో నడిచి మా గ్రామ అభివృద్ధి పథంలో నడిపిస్తాం జై జవాన్ జై కిసాన్ మన గ్రామాల్లో రైతులు బాగుంటే భారతదేశ బాగుంటుంది అలాగే జవాన్ కూడా బాగుంటే మన భారతదేశానికి కూడా రక్షణ ఉంటుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అంకన్న గారి వెంకట గౌడ్, బొల్లి రాజు డప్పు వెంకటి బొక్క శివరాములు రామచంద్ర రెడ్డి దొంతి లక్ష్మీనారాయణ గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు

# ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కీ బిగ్ షాక్ మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అవుసుల భవాని రాజీనామా

**మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్. ఆగస్టు 15 మెదక్ టుడే న్యూస్** స్థానిక సంస్థల ఎన్నికల ముందు కాంగ్రెస్ కు షాక్ తగిలింది.. మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి అవుసుల భవాని రాజీనామా చేసింది.. శుక్రవారం పెద్ద శంకరంపేట లో ఉన్న మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించింది.. సమావేశంలో మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా ఎన్నికైనప్పటి నుంచి పార్టీ సరియైన గుర్తింపు ఇవ్వడం లేదని పార్టీ నిర్వహించే కార్యక్రమాలకు సమాచారం ఇవ్వకపోవడం వివక్ష కాదా అని ప్రశ్నించారు..ఎన్నికలకు ముందు ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ గెలుపు కోసం ఒక మహిళగా ప్రతి ఇంటికి వెళ్లి బొట్టు పెట్టి ఓట్లు అడిగానని ఆ సందర్భంలో ఎంతోమంది పెద మహిళలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చాను కాని కనీసం ఇందిరమ్మ కమిటీలో కూడా శంకరంపేట మండలంలో నా పేరు లేకపోవడం కాంగ్రెస్ పార్టీలో మహిళలకు ఏ విధమైన వివక్ష ఉందో నాయకులు నా రాజీనామాతో ఇప్పుడైనా గుర్తించాలని అన్నారు.బీసీ మహిళనైన నేను జిల్లా అధ్యక్ష పదవిలో ఉండి కార్యకర్తలకు ప్రజలకు న్యాయం చేయలేకపోతున్నానని ఆత్మాభిమానం చంపుకొని పార్టీలో ఉండలేనని తన




రాజీనామాను పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మొగిలి సునీత కు తమ రాజీనామా పత్రాన్ని ఫ్యాక్స్ పంపుతున్నట్లు తెలిపారు

# కలెక్టరేట్ లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**మెదక్ ఆగస్టు 15 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్న అదనపు కలెక్టర్ నగేష్ డిఆర్ఓ భుజంగరావు, పరిపాలన అధికారి యూనస్ వివిధ శాఖలకి చెందిన జిల్లా స్థాయి అధికారులు, వారి సిబ్బంది79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్లో జాతీయ పతాకాన్ని లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆవిష్కరించారు.అంతకుముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.వివిధ శాఖలకి చెందిన జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# 79వ స్వాతంత్రం దినోత్సవం సందర్భంగా మెదక్ బిజెపి జిల్లా కార్యాలయం వద్ద మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు





**మెదక్ ఆగస్టు 15 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ఈ 15 ఆగస్టు 2025 రోజున స్వాతంత్రం సందర్భంగా ప్రతి ఒక్క వ్యక్తి దేశభక్తి తో తమ ఇంటి పైన జాతీయ జెండాను గౌరవంగా కట్టుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుభాష్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఎం ఎల్ ఎన్ రెడ్డి బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సతీష్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్ అసెంబ్లీ కన్వీనర్ మధుసూదన్ జిల్లా నాయకులు సిద్ధిరాములు రంజిత్ రెడ్డి ఆకుల ప్రభాకర్ శివ కల్కి నాగరాజు పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు ఆకుల రాము బీజేవైఎం రాహుల్ సన్నీ సాయికిరణ్ సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.


# మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



**మెదక్ ఆగస్టు 15 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** 79 వ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మెదక్ నియోజకవర్గం ప్రజలకు అధికారులకు ప్రజాప్రతినిధులకు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ రాష్ట్ర నాయకులు సుప్రభాతా రావు మెదక్ జిల్లా యూత్ అధ్యక్షుడు పరశురాం గౌడ్ పట్టణ అధ్యక్షుడు గూడూరి ఆంజనేయులు గౌడ్ తాజా మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# పరివాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలి : ఎమ్మార్వో

**పాపన్నపేట, ఆగస్టు 15 మెదక్ టుడే న్యూస్** వారం రోజులుగా ఎడతెరిపి లేని వర్షాలు,సింగూర్ ప్రాజెక్టు నుండి నీటిని దిగువకు విడుదల చేయడంతో మండలం లోని మంజీరా నది తీరా పరివాహక గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తహసీల్దార్ సతీష్ కుమార్ సూచించారు. వనదుర్గా ప్రాజెక్ట్,(ఘనపురం ప్రాజెక్ట్) సమీప ప్రాంతాల మత్స్యకారులు చేపల వేట చేయవద్దని,రైతులు,పశువుల కాపరులు అటు వైపు వెళ్ళవద్దని శుక్రవారం ఎమ్మార్వో సూచించారు.



# ఉత్తమ ఉద్యోగ ప్రశంస పత్రం అందుకున్న చేగుంట తహశీల్దార్ శ్రీకాంత్

**చేగుంట ఆగస్టు 15 మెదక్ టుడే న్యూస్** 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉద్యోగ ఉత్తమ ఉద్యోగులకు మెదక్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు, ల చేతుల మీదుగా అందజేశారు, ఉత్తమ ఉద్యోగిగా చేగుంట తహసిల్దార్ శ్రీకాంత్ అవార్డును అందుకున్నారు ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగి అవార్డు గ్రహీత తహశీల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రజలకు సేవలు అందిస్తూ, ప్రభుత్వ సూచనల మేరకు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించినందుకు ఉత్తమ ఉద్యోగిగా గుర్తింపునిచ్చి అవార్డు అందజేయడం సంతోషంగా ఉందని ఈ అవార్డుతో బాధ్యతలు మరింత పెరిగాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## స్థానిక జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయం నందు జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.



**మెదక్ ఆగస్టు 15 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** సాయుధ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గౌరవ వందనాల నడుమ జాతీయ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం రావడానికి కారణం ఎందరో మహనీయుల ప్రాణత్యాగమని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు సిబ్బంది దేశానికే గర్వకారణంగా ఉంటూ అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్న సందర్భాన్ని గుర్తుచేశారు. సిబ్బంది అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ సిబ్బందికి మిఠాయిలు పంచి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా ప్రజలకు పోలీసు సిబ్బందికి 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డియస్పి రంగా నాయక్ మరియు ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీ. ఎస్ సందీప్ రెడ్డి గారు మరియు డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ మధు సుధన్ గౌడ్ మరియు ఆర్ఐ శ్రీ. రామ కృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.





**మెదక్ ఆగస్టు 15 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** 79 వ స్వాతంత్ర దినోత్సవం ను పురస్కరించుకుని మెదక్ జిల్లా ప్రజలకు, మరియు జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి అదనపు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ నాడు ఎందరో త్యాగధనుల పలితం, నేడు దేశ ప్రజలంతా స్వేచ్ఛ వాయువులు పిలుస్తూ స్వతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని కావున వారిని ఎప్పుడూ మనం స్మరిస్తూ వారి త్యాగ ఫలం ద్వారా మనం ఈరోజు ఎంతో స్వేచ్ఛగా, స్వతంత్రంగా జీవిస్తున్నాం అని వారి ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని తమ వంతు బాధ్యతగా దేశ సేవ కొరకు పాటుపడాలని అన్నారు.?

# ఘనంగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు జి. వివేక్ వెంకటస్వామి**








**మెదక్ ఆగస్టు 15 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరణ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై సమగ్ర సమాచారాన్ని వివరించిన మంత్రివర్యులు. అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు అభివృద్ధి సంక్షేమ పథకాలపై వివిధ స్టాల్స్ ఏర్పాటు ఉత్తమ సేవలందించిన అధికారులకు సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేత79వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,ఎస్పీ డివి శ్రీనివాసరావు,అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్ ఆర్డీవో రమాదేవి డిఆర్ఓ భుజంగరావు, వివిధ శాఖలకి చెందిన జిల్లా స్థాయి అధికారులు, వారి సిబ్బంది
79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విచ్చేసిన స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రజా ప్రతినిధులకు, పురప్రముఖులకు, జిల్లా ప్రజలకు, అధికారులకు, విద్యార్థినీ, విద్యార్థులకు, పాత్రికేయులకు నా హృదయ పూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలుజాతిపిత మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో ఎందరో మహనీయుల త్యాగాలతో దేశానికి స్వాతంత్ర్యం సాధించుకున్నాం. డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ అధ్వర్యములో రూపొందించ బడిన రాజ్యాంగం మన దేశాన్ని ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచేలా చేసింది. మన ఆకాంక్షలను అర్థం చేసుకొని, మన సమస్యలను పరిష్కరించే ప్రజాస్వామ్య భారతదేశాన్ని రూపొందించుకున్నాం. భారత జాతి స్వేఛ్ఛా వాయువులు పీల్చుకునేందుకు పోరాడిన త్యాగ ధనులందరికి ఈ సందర్భంగా జోహార్లు అర్పిస్తున్నాను.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాటాలు చేసిన తెలంగాణ వీరులకు జేజేలు పలుకుతు, ఈ పోరాటంలో తమ ప్రాణాలు త్యాగం చేసిన తెలంగాణ అమరవీరులకు ఘనమైన నివాళులు అర్పిస్తున్నాను.తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనే ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి, ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్లు గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారు.మన మెదక్ జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల సమాచారం మీ ముందు ఉంచుతున్నాను.రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మహాలక్ష్మిజిమెదక్ జిల్లాలో ఇప్పటివరకు 3 కోట్ల 02 లక్షల సార్లు మహిళలు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. దీని ద్వారా మహిళలకు 83 కోట్ల 50 లక్షల రూపాయల లబ్ది చేకూరింది.విద్యుత్ శాఖగృహజ్యోతి:మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 27 వేల 393 విద్యుత్ వినియోగదారులకు 200 యునిట్ల లోపు జీరో బిల్లు జారి చేయడం జరిగింది. ఈ పథకం ద్వారా ప్రభుత్వం మన జిల్లాలో ఇప్పటివరకు 65 కోట్ల 03 లక్షల సబ్సిడి అందచేసింది.వ్యవసాయ శారైతు భరోసావానాకాలం 2025 సంవత్సరమునకు గాను మొత్తం 2,62,043 రైతుల ఖాతాల్లో 220 కోట్ల 84 లక్షల రూపాయలు అందజేయడం జరిగింది.రైతు రుణమాఫీ: మెదక్ జిల్లాలో రైతు రుణమాఫీ పథకం ద్వారా ఇప్పటి వరకు మొత్తం 87 వేల 491 మంది రైతన్నలకు 645 కోట్ల 41 లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరిగింద్వైద్య మరియు ఆరోగ్య శాఖరాజీవ్ ఆరోగ్యశ్రీ:రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచి అమలు చేస్తున్నాము. ఈ పథకం ద్వారా మెదక్ జిల్లాలో 18 వేల 626 మంది పేదలు చికిత్సలు పొందగలిగారు, అందుకు గాను ప్రభుత్వం 49 కోట్ల 71 లక్షల రూపాయలు ఖర్చు చేసింది.జిల్లాలో కొత్త మెడికల్ కాలేజి మరియు నర్సింగ్ కాలేజిలను ప్రారంభించడం జరిగింది. కొత్త మెడికల్ కాలేజి బిల్డింగ్ కొరకు 180 కోట్ల రూపాయలు మరియు నర్సింగ్ కాలేజీ బిల్డింగ్ కొరకు 26 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది.పౌర సరఫరా శాఖ:500 రూపాయలకే వంట గ్యాస్:ఈ పథకం ద్వారా మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 26 వేల 796 మంది వినియోగదారులకు 4 లక్షల 68 వేల 195 గ్యాస్ సిలిండర్లు 500 రూపాయలకే పంపిణీ చేయడం జరిగింది. దీనికి గాను ప్రభుత్వం 13 కోట్ల 18 లక్షల రూపాయల సబ్సిడీ అందించింది.ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా జిల్లాలో 2 లక్షల 16 వేల 716 కుటుంబాలకు చౌక ధర దుకాణాల ద్వారా జూన్ 2025 నుండి ఇప్పటి వరకు మూడు నెలలకు సరిపడే 13 వేల 923 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ఉచితంగా ఒకే సారి పంపిణి చేయడంజిల్లాలో 9964 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగింది. మరియు కార్డులలో పిల్లలను చేర్చుట తదితర మ్యుటేషన్లు వంటి 34 వేల 730 దరఖాస్తులను విచారణ జరిపి ఆమోదించడం జరిగింది. వీరికి సెప్టెంబర్ 2025 మాసంలో సన్నబియ్యం ఇవ్వడం జరుగుతుంది.యాసంగి 2024-25 సీజన్లో జిల్లాలోని రైతులందరికీ నిర్దేశించిన మద్దతు ధర కల్పించుటకై, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 3 లక్షల 19 వేల 144 మెట్రిక్ టన్నుల వరి ధాన్యంను 80 వేల 873 మంది రైతుల నుండి కొనుగోలు చేసి ఇప్పటివరకు 740 కోట్ల 42 లక్షల రూపాయలు చెల్లించడం జరిగింది. 14,994 మంది రైతుల నుండి 62,747 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం సేకరించటం జరిగింది. వీరికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చొప్పున మొత్తం 31 కోట్ల 37 లక్షల రూపాయలు రైతుల ఖాతాలో త్వరలోనే జమ చేయడం జరుగుతుంది.విద్యా శాఖ:మెదక్ జిల్లాలోని 74 వేల 265 విద్యార్థులకు రెండు జతల ఏక రూప దుస్తులను మరియు పాఠ్య పుస్తకాలను, వర్క్ బుక్లు మరియు నోట్ బుక్లు ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం నుండి 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు గల 32 వేల 773 విద్యార్థులకు కూడా నోట్ బుక్లు ఉచితంగా పంపిణీ చేయడం జరిగినది. అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలో మరియు హాస్టల్ లలో డైట్ చార్జీలు పెంచి నాణ్యమైన పోషకాలతో కూడిన భోజనం అందిస్తున్నాము. ప్రభుత్వ జూనియర్ కాలేజీల మరమత్తుల కొరకు 3 కోట్ల 26 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది.జిల్లాలో కొత్తగా 200 కోట్ల రూపాయలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేయడం జరిగింది.గృహ నిర్మాణ శాఇందిరమ్మ ఇండ్లు :మెదక్ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా మొదటి విడతలో 456 కోట్ల 25 లక్షల వ్యయంతో 9 వేల 125 ఇండ్లు మంజూరు కాగా ఇందులో అత్యధికమైన ఇండ్ల నిర్మాణ పనులు వివిధ దశలలో కలవు మరియు ఇండ్ల నిర్మాణ ప్రగతిని బట్టి ఇప్పటి వరకు 1302 లబ్దిదారులకు 13 కోట్ల 42 లక్షల రూపాయలను వారి ఖాతాలలో జమ చేయడం జరిగింది.రెవిన్యూ భూభారతి చట్టం :
కొత్త భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలుపరచడానికి ప్రతి రెవిన్యూ గ్రామంలో ప్రజల వద్దకే వెళ్లి రెవిన్యూ సదస్సులు నిర్వహించి 37,817 వేల అర్జీలు సేకరించడం జరిగింది. ఈ అర్జీలను చట్టప్రకారం విచారణ చేసి అతి త్వరలో పరిష్కరించబోతున్నాము.
అటవీ శాఖ:జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమం ద్వారా ఈ సంవత్సరం 37 లక్షల మొక్కలు నాటుట లక్ష్యం కాగా ఇప్పటి వరకు 23 లక్షల 24 వేల మొక్కలు నాటడం జరిగింది.జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ
ఇందిరా మహిళా శక్తి భవనానికి 5 కోట్ల రూపాయలు కేటాయించి పనులు ప్రారంభించడం జరిగింది. ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా గడచిన ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు లింకేజీ ద్వారా 110.53 కోట్ల రూపాయలతో 7758 మహి సభ్యులకు చిన్న తరహా వ్యాపారాలు పెట్టించి వారి ఆర్థిక ప్రగతికి తోడ్పడడం. జరిగింది. వడ్డీ లేని రుణాల కింద 10 వేల 574 మహిళ సంఘాలకు 21.69 కోట్ల రూపాయల వడ్డీ రాయితీ మంజూరి చేయడం జరిగింది.
పంచాయతీ రాజ్ శాఖ
ఏడుపాయల వనదుర్గ అమ్మవారి పరిసరాల అభివృద్ధి కొరకు 35 కోట్ల రూపాయల వ్యయంతో పనులు ప్రారంభించడం జరిగింది.
మెదక్ చర్చి పరిసరాల అభివృద్ధి కొరకు 29 కోట్ల 18 లక్షల రూపాయలు మంజూరు చేసి పనులు ప్రారంబించడం జరిగింది.
విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, మహిళా మరియు శిశు సంక్షేమం, రోడ్లు, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీలు, మునిసిపాలిటులు, వాటర్ సప్లై, వెటర్నరీ మరియు ఇతర అన్ని శాఖలలో విప్లవాత్మకమైన అభివృద్ధి సాదించడం జరిగిందని చెప్పడానికి ఆనందిస్తున్నాను.
పోలీస్ శాఖశాంతిభద్రతల పరిరక్షణలో, నేరాలు నిరోధించడంలో, రహదారుల ప్రమాదాల నివారణలో, మత్తు పదార్ధాల మరియు సైబర్ నేరాల నియంత్రణ కొరకు కృషి చేస్తున్న పోలీస్ యంత్రాంగానికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి విజయవంతం చేస్తున్న అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు జిల్లాను అన్ని రంగాలలో మొదటి స్థానంలో నిలుపుటలో ప్రజలు, ఉద్యోగులు, ప్రతి ఒక్కరు పనిచేయాలనీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సందర్భంగా ఇక్కడకు విచ్చేసిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు, సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## సేవాలల్ స్ఫూర్తితో తండాలు ప్రగతి పథంలో పయనించాలి.ఎంఎల్ఏ మైనంపల్లి రోహిత్





**మెదక్.. రామాయంపేట మండలం ఆగస్టు 15 మెదక్ టుడే న్యూస్** రామాయంపేట మండలంలోని దంతేపల్లి జమ్లా తండాలో ఏర్పాటు చేసిన సేవాలాల్ విగ్రహం ఎంఎల్ఏ మైనంపల్లి రోహిత్ ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర దినోత్సవం నాడు సేవలాల్ విగ్రహ ఆవిష్కరణ అభినందనీయం అని అన్నారు. తండాల్లో ఒకప్పుడు ఇబ్బందికర జీవన శైలి ఉండేదని,ఇప్పుడు అధునాతన సౌకర్యాలతో పల్లెలతో సమానంగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు.ప్రభుత్వం తండాల అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు.గత ప్రభుత్వంలో దళిత గిరిజన మరియు బహుజనుల పిల్లలు విద్యకు నోచుకోలేదని, బర్రెలు , గొర్రెలు, చేపలు అని విద్యను పేదలకు దూరం చేసి అవివేక సమాజ నిర్మాణం చేసి రాజ్యమేలాలని ఒక దుష్ట పన్నాగం పన్నారని ధ్వజం ఎత్తారు.కానీ నేడు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యకు పెద్ద పీఠ వేస్తున్నాం అన్నారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ తో ప్రతి పేద వాడు ఉచిత విద్య అభ్యసించే అవకాశం ఉందని తెలిపారు.తండ ప్రజలు ఇదే చైతన్యం ఎల్ల వేళలా కొనసాగించాలని తను ఎల్లపుడూ గిరిజన జాతికి అండగా ఉంటానని తెలిపారు .

# ప్రకృతి విపత్కర పరిస్థితిల్లో ప్రజలను రక్షించడానికి ఎస్ డి ఆర్ ఎఫ్ బృందం

**- సిద్ధం. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు**

**మెదక్ ఆగస్టు 15 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలో అగ్నిమాపక శాఖ కార్యాలయం ఎస్ డి ఆర్ ఎఫ్ దళం మరియు అగ్నిమాపక సేవల వర్షాకాల సంసిద్ధతను పరిశీలించి, ఎస్ డి ఆర్ ఎఫ్ సిబ్బందితో సంభాషించి, సిబ్బందికి కొన్ని విలువైన సలహాలు కలెక్టర్ఇచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి విపత్కర పరిస్థితులను ఎదుర్కోవడానికి జిల్లాలో ఎస్ డి ఆర్ ఎఫ్ బృందం పదిమంది సభ్యులు సిద్ధంగా ఉంచామని చెప్పారు.పెద్ద ఎత్తున విపత్తు సమయంలో అవసరమయ్యే వాహనాలు, పడవలువాటిలో రెస్క్యూ ఆపరేషన్ల కోసం ప్రత్యేకమైన ఉపకరణాలు కటింగ్ టూల్స్, డీప్ డైవింగ్ సెట్లు, గాలితో నిండిన లైటింగ్ టవర్లు), కమ్యూనికేషన్ పరికరాలు రేడియోలు,



ఉపగ్రహ ఫోన్లు మరియు మెడికల్ కిట్లు సిద్ధంగా ఉన్నాయని బృందం ప్రతిస్పందన సామర్థ్యాలు మరియు సమన్వయ నైపుణ్యాలను అడిగి తెలుసుకోవడం జరిగిందని. బృందానికి ఉన్న



పరిజ్ఞానం గురించి ఆరా తీయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి జి వేణు , స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మెదక్ జిల్లా హవెలి ఘన్పూర్ మండలం కేంద్రంలో బిజెపి అధ్యక్షుడు వదల పర్తి శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు

**మెదక్.. హవేలీ ఘన్పూర్ మండలం ఆగస్టు 15 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** హవేలీ ఘనపూర్ మండల శాఖ తరఫున 79వ స్వాతంత్ర వేడుకలను మండల అధ్యక్షులు వదలపర్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో హర్ ఘర్ తిరంగా యాత్ర నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో మండలం అధ్యక్షులు వదలపర్తి శ్రీనివాస్. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ల్ ఎన్ రెడ్డి జిల్లా నాయకులు శ్రీపాల్ మండల నాయకులు శ్యామ్ జవాజి ప్రభు వేణు విష్ణు బూత్ కమిటీ అధ్యక్షులు బిజెపి కార్యకర్తలు ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు





# ఇప్పటికీ మాసిపోని విభజన గాయాలు

## రాష్ట్రంలో పాలకుల అండతోనే మాదకద్రవ్యాల వాడకం – గవర్నర్ ఆర్ఎన్ రవి



**చెన్నై:** ప్రతియేటా ఆగస్టు 14న భారతదేశం తన ఐదువేల సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో ఎన్నడూ జరగని ఓ ఘటనను బాధతో గుర్తు చేసుకుంటోందని, భారతదేశం రెండు ముక్కలైన సందర్భంగా ఏర్పడిన గాయాలు ఇంకా మానలేదని గవర్నర్ ఆర్ఎన్ రవి పేర్కొన్నారు. ఈ మేరకు రాజ్‌భవన్ ఎక్స్ పేజీలో ఆయన ఓ సందేశం వెలువరించారు. ముస్లింలకు ప్రత్యేక దేశం కావాలంటూ ముస్లింలీగ్ హింసకు పాల్పడిందన్నారు. ముస్లింలీగ్ చేత 'కాఫీర్లు' గా ముద్రవేయబడిన లక్షలాదిమంది తమ పూర్వీకులు వేల సంవత్సరాలుగా నివసించిన భూమి నుండి మరో ప్రాంతానికి వలసపోయారని, ఆ నాటి విభజన గాయాలు ఇంకా మానలేదన్నారు. ముసుగు కప్పుకుని ఉన్న ఇలాంటి దుష్టశక్తులు ఇప్పటికీ పెరుగుతున్నందున దేశం (ఆగస్టు 14)ను లోతైన భావోద్వేగంతో గుర్తుంచుకుంటోందన్నారు. ఆ దుష్టశక్తులు అసత్యాలతో, మోసపూరిత చర్యలతో దేశం యొక్క ఆత్మవిశ్వాసాన్ని విచ్ఛిన్నం చేయడానికి, ప్రజల మనోధైర్యాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. నవ్యభారతం పటిష్టభారతం అనే సంకల్పం దిశగా భారతావని పురోగమిస్తున్న ఈ తరుణంలో ఆ దుష్టశక్తులను ఎదురించేందుకు ప్రతి భారతీయుడూ ప్రత్యేకించి తమిళనాడుకు చెందిన తన సోదరసోదరీమణులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని గవర్నర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పాలకుల అండదండలతోనే మాదకద్రవ్యాల వినియోగం పెరిగిందని, వీటికి తోడు మహిళలపై లైంగిక వేధింపులు తదితర నేరాలు కూడా పెరిగాయని గవర్నర్ ఆరోపించారు. ఇలాంటి లైంగికపరమైన నేరాలను ఉక్కుపాదంతో అణచివేయాలన్నారు. పాలకుల ఆశీస్సులతోనే రాష్ట్రంలో మాదకద్రవ్యాల పంపిణీ జరుగుతోందని, గంజాయితో సహా రసాయన మాదక ద్రవ్యాల వాడకమూ పెరుగుతోందని ఆరోపించారు. రాష్ట్ర భవిష్యత్‌కు హానికలిగించేవారిపై నేటి యువత సాయంతో కఠిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# వర్షంలో తడిసిపోతూ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన రాహుల్ గాంధీ



**ఢిల్లీ:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పార్టీ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సమయంలో రాహుల్ గాంధీ వర్షంలో తడిసి ముద్దవుతూ కనిపించారు. భారీ వర్షంలో గొడుగు లేకుండా నిలబడి కనిపించారు. ఈ ప్రత్యేక సందర్భంగా రాహుల్ దేశానికి శుభాకాంక్షలు తెలిపారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేసుకుంటూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్'లో పోస్ట్ చేశారు. ఆ పోస్ట్‌లో, "స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశవాసులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. గొప్ప స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం ద్వారా సాధించిన ఈ స్వేచ్ఛ, భారతదే శాన్ని నిర్మించడానికి ఒక ప్రతిజ్ఞ ఇక్కడ న్యాయం సత్యం, సమానత్వంపై ఆధారపడి ఉంటుంది. ప్రతి హృదయంలో గౌరవం, సోదరభావం ఉంటుంది. ఈ విలువైన వారసత్వం గర్వం, గౌరవాన్ని కాపాడుకోవడం మనందరి కర్తవ్యం. జై హింద్, జై భారత్.. అంటూ రాసుకొచ్చారు. ప్రియాంక గాంధీ కూడా దేశానికి శుభాకాంక్షలు తెలిపారు. ఆమె ఇన్‌స్టాగ్రామ్ ద్వారా, " దేశవాసులందరికీ స్వాతం త్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. మన లక్షలాది మంది వీరులు లెక్కలేనన్ని త్యాగాలు చేయడం ద్వారా మనకు స్వేచ్ఛను అందించారు. వారు ప్రజాస్వామ్యం, న్యాయం, సమానత్వం, పరస్పర ఐక్యత అనే జాతీయ సంకల్పాన్ని మనకు అంద జేశారు. ఒక వ్యక్తి ఒక ఓటు అనే సూత్రం ద్వారా మనకు సంపన్నమైన ప్రజాస్వామ్యాన్ని అందించారు. మన స్వేచ్ఛ, రాజ్యాంగం.. దాని సూత్రాలను రక్షించాలనే మా సంకల్పం దృఢమైనది. జై హింద్! జై భారత్! " అంటూ పేర్కొన్నారు.

# రైతు వ్యతిరేక చర్యలకు అడ్డుగోడగా నిలబడతా ట్రంప్‌కు పరోక్ష సందేశం



**న్యూఢిల్లీ:** రైతన్నలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎర్రకోట వేదిక నుంచి భరోసా ఇచ్చారు. దేశం స్వయంసమృద్ధికి పాటుపడుతున్న రైతులకు అండగా నిలుస్తామని, వారి ప్రయోజనాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అమెరికాతో 'ట్రేడ్ డీల్' విషయంలో ప్రతిష్ఠంభన కొనసాగుతుండటం, ట్రంప్ టారిఫ్ బెదిరింపుల నేపథ్యంలో ప్రధాని మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. 'దేశంలోని రైతులు, మత్స్యకారుల ప్రాధాన్యతకు కట్టుబడి ఉన్నాం. రైతుల ప్రయోజనాల విషయంలో రాజీ ఉండదు. వారి ప్రయోజనాలు దెబ్బతినకుండా మోదీ ఒక రక్షణ గోడగా నిలుస్తారు' అని ప్రధాని తెలిపారు. ఆత్మనిర్భర్ భారత్‌కు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను గుర్తుచేస్తూ, ఇతర దేశాలపై ఆధారపడితే అది విపత్తుకు దారితీసే అవకాశం ఉంటుందన్నారు. దేశ ప్రయోజనాలను కాపాడుకోవాలంటే మనం తప్పనిసరిగా స్వయం సమృద్ధి సాధించాల్సి ఉంటుందని చెప్పారు. రైతులకు అడిషనల్ సపోర్ట్ అవసరమైన 100 జిల్లాలను ప్రభుత్వం గుర్తించిందని, వాటిని పటిష్టం చేసేందుకు ప్రధాన్ మంత్రి ధన్ ధాన్య క్రిషి యోజనను తాము ప్రారంభించినట్టు చెప్పారు. రైతుల ప్రయోజనాలను కాపాడే విషయంలో ఎలాంటి మూల్యం చెల్లించుకునేందుకైనా తాము సిద్ధంగా ఉన్నట్టు ప్రధాని గతవారంలోనూ విస్పష్టంగా చెప్పారు. అమెరికా వ్యవసాయ, పాల ఉత్పత్తులకు భారత్ మార్కెట్‌లోకి చొప్పించాలని ట్రంప్ ఒత్తిడి తెస్తుండగా, ఇందుకు భారత్ సముఖంగా లేదు. దీంతో అమెరికాతో ట్రేడ్ డీల్ కోసం ఐదు రౌండ్లు జరిపిన చర్చలు విఫలమయ్యాయి. ఈ విషయంలో ఓవైపు ప్రతిష్ఠంభన కొనసాగుతుండగా ఇండియాపై 25 శాతం టారిఫ్, అదనంగా 25 శాతం లెవీని ట్రంప్ ప్రకటించారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను కొనసాగిస్తే మరిన్ని సుంకాలు తప్పవని కూడా ట్రంప్ హెచ్చరికలు చేస్తున్నారు. 2025 నాటికి మేడ్-ఇన్-ఇండియా చిప్స్‌అంతర్జాతీయంగా వాణిజ్య అస్థిరతల మధ్య 'స్వదేశీ' ఉత్పత్తులకు ప్రధాని ప్రాధాన్యత ఇస్తున్నారు. 21వ శతాబ్దాన్ని టెక్నాలజీ డ్రైవెన్ సెంచరీగా మలుచుకోవాలని మోదీ ఎర్రకోట నుంచి పిలుపునిచ్చారు. ఈ ఏడాది చివరినాటికి 'మేడ్ ఇన్ ఇండియా చిప్స్' మార్కెట్లోకి రానున్నాయని చెప్పారు.

# శ్రీకృష్ణుడి స్ఫూర్తితో సుదర్శన్ చక్ర ఎర్రకోట వేదికగా మోదీ



**న్యూఢిల్లీ:** భారత్‌ను ఎలాంటి ముప్పు నుంచైనా రక్షించేందుకు బహుళ అంచెల భద్రతా వ్యవస్థగా మిషన్ 'సుదర్శన్ చక్ర'ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీప్రకటించారు. దేశీయ సాంకేతికతో వచ్చే పదేళ్లలో దీనిని అభివృద్ధి చేస్తామని చెప్పారు. నిఘా, సైబర్ ప్రొటక్షన్‌తో ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉంటాడని భావిస్తున్నట్టు చెప్పారు. ఈ వ్యవస్థ శత్రువులు, ఉగ్రవాదాలను నుంచి కీలక ప్రదేశాలను కాపాడుతుందని భరోసా ఇచ్చారు. మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తిగా ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటపై జాతీయజెండాను ఎగురువేసిన అనంతరం జాతినుద్దేశించి మోదీ ప్రసంగించారుఇజ్రాయెల్ 'ఐరన్ డోమ్', అమెరికా ప్రతిపాదిత 'గోల్డెన్ డోమ్' తరహాలో ఉండనుంది. 100 గంటల సేపు పాక్ క్షిపణులను సమర్ధవంతంగా తిప్పికొట్టింది. ఈ క్రమంలో భారత్‌ను ఎలాంటి ముప్పునైనా రక్షించేందుకు మిషన్ సుదర్శన్ చక్రను ప్రధాని మోదీ ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది.'2035 నాటికి ఈ రక్షణ కవచాన్ని (సుదర్శన్ చక్ర) విస్తరించడం, పటిష్టం చేయడం, ఆధునీకరించడం చేస్తాం. శ్రీకృష్ణుని స్ఫూర్తితో సుదం ్శన్ చక్ర మార్గాన్ని ఎంచుకున్నాం. పూర్తి రీసెర్చ్‌తో అభివృద్ధి చేసి, దేశీయంగానే దీనిని రూపొందిస్తాం.

# వడియారం గ్రామంలో పీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రావణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**చేగుంట ఆగస్టు 15 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం వడియారం గ్రామంలో కాంగ్రెస్ పీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రావణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు జెండా ఎగరవేయడం జరిగిన ది.వారు మాట్లాడుతూ 1947 సంవత్సరంలో ఎందరో స్వాతంత్ర సమరయోధులు చేసిన కృషిగాను భారతదేశానికి స్వతంత్రం వచ్చింది ఎందరో మహనీయుల తాగ ఫలితంమే మన దేశానికి స్వతంత్రం వచ్చింది కనుకనే ఈరోజు మనం ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నాము అని అన్నారు ఈ కార్యక్రమంలో బిస్కి రామచంద్రారెడ్డి బొల్లి రాజు దుర్గం వెంకటి బొక్క శంకర్ గ్రామ పెద్దలు విద్యార్థిని విద్యార్థులు యువకులు, పాల్గొనడం జరిగినది



# అట్టహాసంగా జాతీయ పతాకావిష్కరణ





**పాపన్నపేట, ఆగస్టు 15 మెదక్ టుడే న్యూస్:**79 వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుక శుక్రవారం పాపన్నపేట మండల వ్యాప్తంగా అట్టహాసంగా జరిగింది. ఎమ్మార్వో కార్యాలయం వద్ద తహసీల్దార్ సతీష్ కుమార్,మండల పరిషత్ కార్యాలయం వద్ద డిఎల్ పివో సురేష్ బాబు,ఠాణాలో ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,మండల వనరుల కేంద్రం వద్ద విద్యాధికారి ప్రతాప్ రెడ్డి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారి అన్వర్,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద చైర్మన్ గుణిశెట్టి మల్లేశం,ఏడుపాయల ఈవో కార్యాలయం వద్ద కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ మువెన్నెల జెండా ఎగురవేసి జాతీయ గీతాలాపన చేశారు. వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు .

# మనస్తాపంతో మహిళ ఆత్మహత్య



**పాపన్నపేట, ఆగస్టు 15 మెదక్ టుడే న్యూస్:** మనస్తాపం చెందిన ఓ మహిళ పురుగు మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని అమ్రియా తండాలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు..అమ్రియాతండాకు చెందిన లునావత్ లక్ష్మీ(40) భర్త గోపాల్ తో కలిసి కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. గత కొన్ని రోజులుగా సంసార విషయంలో భార్యాభర్తల మధ్య చిన్నపాటి గొడవలు చోటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో మనస్తాపం చెందిన లక్ష్మి గురువారం ఉదయం ఇంటి వద్ద పురుగు మందు సేవించింది. దీంతో కుటుంబీకులు వెంటనే గమనించి చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. మృతురాలి తండ్రి లాల్ సింగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# మెదక్ లో ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ నందు విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ వంశీకి ప్రెసెంట్ మెడల్ గ్యా లెంట్రీ వరించింది





**మెదక్ ఆగస్టు 15 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** మెదక్ లో ఏఆర్ హెడ్ క్వాటర్స్ నందు విధులు నిర్వహిస్తున్న వంశీ పోలీస్ కానిస్టేబుల్ గ్రే హౌండ్స్ లో విధులు నిర్వహిస్తున్న సమయంలో అత్యుత్తమ కర్తవ్య నిర్వహణ, అసమాన ధైర్య సహసలను ప్రదర్శించినందుకు గాను ప్రసిడెంట్ మెడల్ అఫ్ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గ్యాలెంట్రీ మెడల్ ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు వంశీ ని అభినందించారు.

# లయన్స్ క్లబ్ అఫ్ చేగుంట అధ్వర్యంలో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం




**చేగుంట ఆగస్టు 15 మెదక్ టుడే న్యూస్** చేగుంట లయన్స్ క్లబ్ అధ్వర్యంలో నేడు 79 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులు ,లయన్స్ సభ్యులందరూ పాల్గొని లయన్స్ అధ్యక్షులు శంభుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రెటరీ పులబోయిన నాగరాజు, జోన్ ఛైర్పర్సన్ ఆకుల సుఖేందర్,ఇమిడేట్లు పాస్ట్ ప్రెసిడెంట్ బూర్క నాగరాజు,పాస్ట్ ప్రెసిడెంట్స్ స్వర్గం సిద్దిరములు,దుర్గం అనీల్ కుమార్,భోగ రాజు, న్యాలపల్లి సతీష్ కుమార్,గొట్టాల నరేష్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095- 9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..